
మనం
వరంగల్
ఉమ్మడి జిల్లా అనుబంధం

సోమవారం, నవంబర్ 6, 2023 పేజీలు :

## బి-ఫామ్ అందుకున్న సింగపురం ఇందిర





స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 5, మనం న్యూస్ : గాంధీభవన్ లో ఏఐసీసీ కార్యదర్శి రోహిత్ చౌదరి చేతుల మీదుగా బి-ఫామ్ ను స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర ఆదివారం అందుకున్నారు.

## పరకాలలో
# చల్లాకు తిరుగులేదు

-ముచ్చటగా మూడోసారి విజయభేరీ ఖాయం

-కోగిల్వాయి గ్రామంలో జోరుగా ప్రచారం..

-గులాబిమయమైన గ్రామం

-మంగళహారతులతో బతుకమ్మలతో ఘన స్వాగతం పలికిన గ్రామ ఆడపడుచులు

-ఆశీర్వదించండి అండగా ఉంటా చల్లా ధర్మారెడ్డి

-రెండుసార్లు చెల్లని మనిషి పరకాలలో కూడా మూడోసారి చెల్లడు

-భారీ మెజారిటీతో మూడోసారి గెలిపించాలని చల్లా పిలుపు



**దామెర, నవంబర్ 5, మనం న్యూస్ :** కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే రాష్ట్రం అందకారమేనని, పనిచేసే బిఆర్ఎస్ పార్టీనే ఆదరించాలని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా దామెర మండలం కోగిల్వాయి గ్రామంలో గడప గడపకి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్, బిజెపి నాయకుల మాటలు నమ్మే పరిస్థితుల్లో ప్రజలు సిద్ధంగా లేరని అన్నారు. గ్రామాలలో వస్తున్న బిజెపి, కాంగ్రెస్ నాయకులను వారు అధికారంలో ఉన్న రాష్ట్రాలలో ఏఏ పథకాలు అమలు చేస్తున్నారో ప్రశ్నించాలని అన్నారు. గ్రామ ప్రజలు ఆలోచించాలి గతంలో కోగిల్వాయి గ్రామం ఎలా ఉండేది ప్రస్తుతం ఎలా ఉంది నిత్యం ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతున్న బిఆర్ఎస్ కు మద్దతు తెలిపి భారీ మెజారిటీతో గెలిపిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని తెలిపారు. కాంగ్రెస్ చెప్తున్న ఆరు గ్యారెంటీలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. తెలంగాణలో ఆ పార్టీకే గ్యారెంటీ లేదని, బిజెపి కి ఆదరణ లేదన్నారు. నేడు కేసీఆర్ భారోసాలో ప్రకటించిన అన్ని హామీలు అమలు చేసే దమ్ము కేసీఆర్ కి ఉందన్నారు.

## కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా
# అందరం కలిసి పని చేద్దాం

**కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఝాన్సీ రెడ్డి**



**పాలకుర్తి, నవంబర్ 5, మనం న్యూస్ :** రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా అందరం కలిసి పనిచేద్దామని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి అన్నారు.ఆదివారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అందరూ కలిసి పని చేయాలని ఆమె తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తుందని గ్రామాలలోని ప్రతి ఇంటికి చెప్పాలని అన్నారు. నియోజకవర్గంలో దయాకర్ రావు ఓడించేందుకు ప్రజలు అందరూ సిద్ధంగా ఉన్నారని అన్నారు. దయాకర్ రావు చెప్పే మాయ మాటలు ఎవరు నమ్మవద్దని భయపడవద్దని అందరికీ అండగా ఉంటానని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యశస్విని రెడ్డి ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తుందని అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి కార్యకర్తలను కాపాడుకుంటామని చెప్పారు. ఎర్రబెల్లి దయాకర్ రావు 26 సంవత్సరాల క్రితం రాజకీయాల్లోకి వచ్చానని చెప్పుకుంటున్నాడని 26 ఏళ్ల యశస్విని రెడ్డి చేతిలో ఓటమి తప్పదని ఆమె అన్నారు. ఈ సమావేశంలో డిసిసిబి డైరెక్టర్ కాకిరాల హరిప్రసాద్, నిరంజన్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, హమ్యా నాయక్, మండలాల పార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి, సురేష్, కృష్ణమూర్తి, నాయకులు వెంగళరావు, జలగం కుమార్, రవీందర్ రావు గంగు కృష్ణమూర్తి, మల్లారెడ్డి, ప్రభాకర్, భాస్కర్, మహేందర్ రెడ్డి, శ్రీనివాస్, ఎల్లయ్య, నాగయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ నాయకులు



**పాలకుర్తి, నవంబర్ 5, మనం న్యూస్ :** మండలం శాతపురం గ్రామ కాంగ్రెస్ మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు వల్లెపు యాదగిరి, దర్దేపల్లి,గ్రామానికి చెందిన యాదవ యూత్ అధ్యక్షులు జే రమేష్, అధ్వర్యంలో 20 మంది, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు బిఆర్ఎస్ పార్టీ లో ఆదివారం చేరారు. రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి, నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావు వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. ప్రతి కార్యకర్తను, కంటికి రెప్పలా కాపాడుకుంటానని తెలిపారు. కొంతమంది నాయకులు మభ్యపెట్టి మోసం చేస్తారని, వారి మాటలు నమ్మకూడదని అన్నారు.

## అబద్దాల కేసీఆర్‌ను
# తాడుతో కట్టేసి గుణపాఠం చెప్పాలి

-అవినీతి పల్లాను జనగామకు తెచ్చాడు జాగ్రత్త

-అబద్దాల అవినీతి ముఖ్యమంత్రి గా కేసీఆర్ కే దక్కుతుంది

-బీఆర్ఎస్ పార్టీలో అందరూ ఉద్యమ ద్రోహిలే

-కేసీఆర్ ఆంధ్రులకన్న రెట్టింపు దోచుకున్నాడు

కాంగ్రెస్ సూపరిపాలన ఉంటుంది



**జనగామ, సెప్టెంబర్ 5, మనం ప్రతినిధి :** తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనలో భాగంగా కంటికి నిండా నిద్ర లేకుండా ప్రతి ఉద్యమ కార్యకర్తలను గుండెల్లో పెట్టుకుని కాపాడుకుంటే తెలంగాణ రాష్ట్రం సిద్ధించాక ఉద్యమ కారులను పక్కకు పెట్టి ఉద్యమ ద్రోహులను

-మిగతా 2లో

## ప్రగతి నగర్ కుత్బుల్లాపూర్ లో క్యాంపేయిన్ నిర్వహించిన కొలన్ హనుమంత్ రెడ్డి



**శ్రీనగర్ కాలనీ, నవంబర్ 5, మనం న్యూస్ :** ప్రగతి నగర్ కుత్బుల్లాపూర్ లో క్యాంపేయిన్ నిర్వహించిన కొలన్ హనుమంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ని గెలిపించాలని క్యాంపేయిన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భవాని రెడ్డి, కొలన్ రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ పాఠశాలలో

## ప్రతి విద్యార్థి ఇంగ్లీషులో మాట్లాడగలగాలి



**జనగామ, సెప్టెం బర్ 5, మనం ప్రతినిధి :** ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థి తెలుగు ఎలాగైతే మాట్లాడుతారో ఇంగ్లీషు లో కూడా అలానే మాట్లాడేందుకు ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని కెన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంగ్లీష్ డైరెక్టర్ రామేశ్వర్ గౌడ్ అన్నారు.రాష్ట్ర పరిశోధన విద్యాసంస్థ వారి సహకారంతో విల్ టు జీవిఫ్ఎస్ కెన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంగ్లీష్ డైరెక్టర్ రామేశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో జనగామ జిల్లా ఉపాధ్యాయులకు 40 రోజుల ఉచిత ఆన్లైన్ శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ ప్రోగ్రాంలో భాగంగా ఆదివారం స్థానిక దుర్గమ్మ కుంటలోని ఎస్ ఎస్ ఎన్ గార్డెన్స్ లో ఫిజికల్ క్లాసెస్ నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి 300 మంది ప్రభుత్వ ఉపాధ్యాయులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి కే. రాము, మండల విద్యాశాఖ అధికారి భగవాన్, మండల నోడల్ ఆఫీసర్ రాజేందర్, పీజీహెచ్ఎంలు నామాల సత్యనారాయణ, సంపత్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ తరగతుల యొక్క ముఖ్య ఉద్దేశం గవర్నమెంట్ పాఠశాలలలో చదివే ప్రతి విద్యార్థి కూడా తెలుగు మాట్లాడినట్టుగా ఇంగ్లీష్ మాట్లాడేటట్టు చేయటమన్నారు. ఉపాధ్యాయులు ఎంతో శ్రద్ధగా తరగతులకు హాజరు కావడం పట్ల వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. విల్ టు కెన్ సంస్థ డైరెక్టర్ రామేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ ఇప్పటివరకు తెలంగాణలో 18 జిల్లాల ఉపాధ్యాయులకు ఈ తరగతులను పూర్తి చేశామని, ఉమ్మడి వరంగల్ జిల్లాలోని మిగతా జిల్లాల్లో కూడా ఈ తరగతులు త్వరలోనే చేపడతామని, అలాగే ఎస్సీఈఆర్టీ సహకారంతో మొత్తం తెలంగాణలో మిగతా జిల్లాలకు కూడా క్లాసెస్ త్వరలో పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణలోని గవర్నమెంట్ స్కూల్లో చదివే ప్రతి విద్యార్థి కూడా తెలుగు మాట్లాడినట్టుగా ఇంగ్లీష్ మాట్లాడేటట్టు చేయటమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అని ఆయన తెలిపారు. ఈ అవకాశం ఇచ్చిన ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ ఇంత మంచి సహకారాన్ని అందించిన జనగామ డి ఇఓ, ఏఎంఓ, ఎంఈఓ కు రామేశ్వర్ గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# బిఆర్ఎస్ నాయకుల అవాస్తవ ప్రకటనలు ఖండిస్తున్నాం

**-సిపిఎం మండల కార్యదర్శి రమేష్**



**స్టేషన్ఘన్పూర్, నవంబర్ 5, మనం న్యూస్ :** ఘన్పూర్ ఇప్పగూడెం గ్రామంలో సిపిఎం పార్టీ ఇతర పార్టీల నుండి బిఆర్ఎస్ పార్టీలోకి 120 మంది చేరడం అవాస్తవమని ఆ ప్రకటనను ఖండిస్తున్నామని సిపిఎం మండల కార్యదర్శి మునిగెల రమేష్ అన్నారు. గ్రామ కమిటీ అత్యవసర సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆదివారం బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి సమక్షంలో ఇప్పగూడెం గ్రామం నుండి బిఆర్ఎస్ లోకి చేరినట్టు సోషల్ మీడియాలో రావడం జరిగింది. సిపిఎం నుండి భారీగా చేరికలు చేరడం అవాస్తమని ఒకరిద్దరిని కుల సంఘం మీటింగ్ ఉందని ప్రలోభాలకు గురిచేసి తీసుకువెళ్లి కండువాలు కప్పియడం సరైన పద్ధతి కాదని అన్నారు. కొద్ది మంది చిల్లర నాయకులు ఈ ఎన్నికలలో పబ్బం గడపటం కోసం కడియం శ్రీహరి మెప్పుకోసం ఇదివరకే ఉన్న బిఆర్ఎస్ కార్యకర్తలను తీసుకెళ్లి కండువాలు కప్పినట్టు ఉందని అన్నారు. చిల్లర నాయకుల అవాస్తవ పద్ధతిని కడియం శ్రీహరి గమనించాలని కోరారు. సిపిఎం పార్టీ ఇప్పటికి ఇప్పగూడెం గ్రామంలో బలంగా ఉందని కార్యకర్తలు పార్టీని కాపాడుకుంటారని అన్నారు. గతంలో ఎంత పెద్ద నాయకులు పోయినా గత స్థానిక సంస్థ ఎన్నికలలో సిపిఎం పార్టీ గెలిచిందని అన్నారు. వాస్తవ విషయాలను బిఆర్ఎస్ నాయకత్వం పరిశీలించాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కోడెపాక యాకయ్య, గ్రామ కార్యదర్శి గట్ల మల్లారెడ్డి, శాఖ కార్యదర్శులు వంగపడ్ల సోమయ్య, పొగాకు యాదగిరి, పోలాసు కిష్టయ్య, పిట్టల శ్రీనివాస్, డివైఎఫ్ఐ గ్రామ కార్యదర్శి నీరటి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ తప్పుడు ప్రచారాలను తిప్పి కొట్టాలి

**-దుష్ట పాలన అంతంలో ఉద్యమకారులు కీలక పాత్ర పోషించాలి**

**-తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరామ్**



**హనుమకొండ, నవంబర్ 5, మనం న్యూస్ :** త్యాగాలతో ఏర్పాటు చేసుకున్న తెలంగాణలో గత 10 ఏండ్లుగా దోపిడి చేస్తున్న కేసీఆర్ చేస్తున్న తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టడం వల్లనే బిఆర్ఎస్ పార్టీని ఓడించగలమని అన్నారు. టిజెఎస్ హన్మకొండ జిల్లా అధ్యక్షులు చిల్లా రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన ఆదివారం హన్మకొండ జిల్లా కేంద్రం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సదస్సులో ఆయన పాల్గొని తెలంగాణ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని ఓడించడంలో ఉద్యమకారుల పాత్రపై మాట్లాడారు. పేపర్ లీకులతో పాలన చేస్తూ తెలంగాణలో ఇవ్వని ఉద్యోగాలు ఇచ్చినట్లు చెపుతున్న కెసిఆర్ తప్పుడు లెక్కలను ప్రజలకు వివరించాలని, ధరణి తీసేస్తారని, ధరణి తీసేస్తే రైతులకు నష్టమని బెదిరిస్తున్న కెసిఆర్ మాటలు నమ్మొద్దని అన్నారు. ఎంతో ప్రాచుర్యం కలిగిన అభివృద్ధిని కావాలనే కాలరాచాడని, జిల్లా పేరుతో నగరాన్ని రెండు ముక్కలు చేసి ఓరుగల్లు చరిత్రను కావాలనే కనుమరుగు చేసిన కేసీఆర్ ను ఓడించాలని అన్నాడు. తెలంగాణ ఉద్యమ చరిత్రలో దీర్ఘకాలిక చరిత్ర, అనుభవం కలిగిన మేము దుష్ట పాలనను అంతం చేయడం కోసం కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని మద్దతు పలుకుతున్నామని అన్నారు. రానున్న కాలంలో ప్రజాస్వామ్య పాలన కొనసాగించాలని, బలహీన వర్గాల అభివృద్ధికి పెద్దపీట వేయాలని, ఉద్యమకారుల అభివృద్ధి బోర్డును నియమించడం లాంటి ముఖ్యమైన విషయాల అమలుతో కాంగ్రెస్ కు మద్దతు పలుకుతున్నామని చెప్పారు. ఉద్యమకారులు, మేధావులు, నిరుద్యోగులు, మహిళలు, రైతులు, కార్మికులు, ఉద్యోగులు అందరూ ఏకమై బిఆర్ఎస్ దుస్తపాలనను అంతం చేయడం కోసం రానున్న 25 రోజులు ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేయాలని పిలుపునచ్చారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ ఉద్యమకారుల వేదిక చైర్మన్ ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ మాట్లాడుతూ తెలంగాణలో దోపిడి పాలన కొనసాగించిన బిఆర్ఎస్ పార్టీని ఓడించాలని ప్రజలు కోరుకుంటున్నారని ఆ ప్రజలకు ఉద్యమ నాయకులుగా నాయకత్వం వహించి దుష్ట పాలన అంతం చేయాలని పిలుపునిచ్చారు. కోదండరామ్ లాంటి ఉద్యమకారులను అణచివేసి ఉద్యమ ద్రోహులకు అధికారం కట్టబెట్టడం ఏమిటని దుయ్యబట్టారు.

కేసీఆర్ నేడు ఉద్యమకారులను బైండోవర్ పేరుతో వేధింపులు చేస్తున్నాడని ఇంతటి దుష్ట పాలనను అంతం చేయడానికి ఉద్యమకారులు ప్రతిన బూనాలని అన్నారు. తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంబటి శ్రీనివాస్, పాల్గొన్నారు.

# అబద్ధాల కేసీఆర్‌ను...

**మొదటి పేజీ తరువాయి....**
అందలమెక్కించి లక్షల కోట్లు సంపాదించిన తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ జనగామ కు అవినీతి పల్లాను తెచ్చాడు జాగ్రత్తగా ఉండాలని జనగామ కాంగ్రెస్ అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే కొమ్మూరు ప్రతాపరెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా జనగామ జిల్లా కేంద్రంలోని 30వ వార్డులో ప్రచారం నిర్వహించగా స్వచ్ఛందంగా వేలాదిమంది కార్యకర్తలు తరలివచ్చి కొమ్మూరికి గజమాల వేసి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చింది సోనియాగాంధీ ఆమె రుణం తీర్చుకునేందుకు చేతి గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించాడు.నీళ్లు నిధులు నియామకాలని తెలంగాణ ప్రజల మోసం చేసిన కేసీఆర్ను తరిమికొట్టాలని, నిరుద్యోగులను పట్టించుకోని కేసీఆర్ ఫామ్ హౌజ్ కే పరిమితమయి నిరుద్యోగ తెలంగాణగా మార్చాడని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కోసం లక్షల కోట్లు దోచుకుతున్న కల్వకుంట్ల కుటుంబాన్ని కాళేశ్వరం ప్రాజెక్టులో కొట్టుకుపోయే విధంగా బుద్ధి చెప్పాలని అన్నారు. తెలంగాణ ప్రాంత ప్రజలపై తల ఒక్కరికి ఐదు లక్షల రూపాయల అప్పుచేశాడని, దళిత వ్యతిరేకైనా కేసీఆర్ ను తెలంగాణ పొలిమేర దాటేవరకు తరిమి కొట్టాలిని, జనగామ ను దోచుకుని 500 కోట్లు ఇస్తానని టికెట్ తెచ్చుకున్న పల్లా అడ్రస్ గల్లంతు కావాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక మహిళలకు పెద్దపీట వేస్తుందని 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటని, ఏకకాలంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తుందని రైతులు పండించిన పంటకు క్వింటాలకు 500 రూపాయల మద్దతు నిర్ణయిస్తుందని, ఇండ్లులేని వారికి పక్కా ఇల్లు కట్టుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం వెన్ను తట్టి ప్రోత్సహిస్తుందని అన్నారు. తెలంగాణ పార్టీలో అందరూ ఉద్యమ ద్రోహులేనని మరోసారి బీఆర్ఎస్ కు ఓటేస్తే మరో ఐదు సంవత్సరాలు గోసపడ వలసిన పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. చదువుకునే విద్యార్థుల అకౌంట్లో నేరుగా 5 లక్షల రూపాయలు ఇస్తామని కాంగ్రెస్ ప్రకటించిందని ,రెండు లక్షల ఉద్యోగాలు ఖాళీ ఉంటే కాలయాపన చేస్తూ తెలంగాణ నిరుద్యోగులను మోసం చేస్తున్న కేసీఆర్ను దుబాయ్ ఫ్లైట్ ఎక్కియాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే జనగామలో ఇండస్ట్రీ కారిడార్, ఐటి సెక్టార్ ను నిర్మించబోతున్నారని,నిరుద్యోగాన్ని నిర్మూలించే కాంగ్రెస్ కు ఓటేసుకుందామని, మహిళ పీజీ కాలేజ్ తెచ్చుకుందామని, స్థానికున్ని నిజాయితీగా పని చేస్తా ఓటు వేసి ఆదరించండి అని అన్నారు. 24 గంటల పాటు అందుబాటులో ఉండే నాయకుడిని భారీ ఎత్తున ఓట్లేసి కాంగ్రెస్ సత్తా ఏంటో చూపించాలిని, నిర్లక్ష్యం చేస్తే కేసీఆర్ కాలేశ్వరం నీళ్లల్లో ముంచేస్తాడని అన్నారు.జనగామ జిల్లాకు కేసీఆర్ వస్తే తాడుతో కట్టేసి గుణపాఠం చెప్పాలితెలంగాణ రాష్ట్రం పేరు చెప్పి లక్షల కోట్లు సంపాదించుకుని ఆంధ్ర కాంట్రాక్టుల చేతిలో తెలంగాణ వనరులను పెట్టిన కేసీఆర్ ను ఈ ప్రాంతానికి వచ్చి ప్రచారం చేస్తే తాడుతో కట్టేసి బుద్ధి చెప్పాలని అన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు



**నర్మెట్ట, నవంబర్ 5, మనం న్యూస్ :** మండలంలోని అమ్మాపూర్ గ్రామానికి చెందిన గంగం మహేందర్ రెడ్డి (53) అనారోగ్యం తో ఆదివారం మృతి చెందగా జనగామ నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశానుసారంతో బిఆర్ఎస్ నాయకులు మృతుల కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియపరచి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పుట్ట కృష్ణంరాజు, ఎంపీటీసీ లక్ష్మీ సిద్దయ్య, గంగం ప్రవీణ్ రెడ్డి, కుంటి కమలాకర్, లక్ష్మయ్య, గుంటుపల్లి అంజయ్య, కుంటి రమేష్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి ఎర్రబెల్లి



**పాలకుర్తి, నవంబర్ 5, మనం న్యూస్ :** పాలకుర్తి నియోజకవర్గం తొర్రూరు మండలం నాంచారి మడూరు సర్పంచ్ గుంటుక యాదలక్ష్మి యాకయ్య వాళ్ళ చిన్నాన్న గుంటుక వెంకట స్వామి హనుమకొండలోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అతడిని పరామర్శించి వారి కుటుంబానికి ధైర్యం చెప్పి, మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను ఆదేశించారు.

## నాయిని రాజేందర్ రెడ్డిని కలిసిన సీతారాం



**వరంగల్, మనం న్యూస్ :** లంగాణ ఆల్ పెన్షనర్స్ మరియు రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు తాళ్ళ వారాని సీతారాం గారు, జిల్లా గౌరవ అధ్యక్షులు పెండ్యాల బ్రహ్మయ్య గారి ఆధ్వర్యంలో ఈరోజు విశాల్ భవన్ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి , స్టేట్ కమిటీ మెంబర్ ఎండీ అబ్దుల్ రహీం లు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు





**-కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి బ్రహ్మరథం పడుతున్న ప్రజలు**

**-కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించుకోవాలని గ్రామాలలో చర్చ**

**హసన్‌పర్తి, నవంబర్ 5, మనం న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కెఆర్ నాగరాజు అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం హసన్‌పర్తి మండల కేంద్రంలోని ఎర్రగట్టు వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మొదటగా మండలంలోని సీతంపేట గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే అభ్యర్థి కెఆర్ నాగరాజు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయా గ్రామాలను సందర్శించగా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. ఈ సందర్భంగా సీతంపేట, గుంటూరుపల్లి గ్రామాలలో పెద్ద ఎత్తున బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. సీతంపేటలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తోకల లక్ష్మారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు జాడి రాజీవ్ గాంధీ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ నుండి మాజీ ఉపసర్పంచ్ చిర్ర తిరుపతి, గుంపుల రణధీర్ రెడ్డి, చిర్ర వినయ్, జంపాల వంశీ, జంపాల చంటి, జంపాల బాబు, మిట్టపల్లి రాజేందర్, బాషబోయిన రాజయ్య, బాషబోయిన కొమురెల్లి, జనగం లింగమూర్తి, రామ్‌శెట్టి శివరాం, తోకల విగ్నేశ్వర్ రెడ్డి, బాషబోయిన ఐలయ్య, కృష్ణాజి రాజు గౌస్, కృష్ణదిరాజు వీరయ్య, గుంపుల మహిపాల్ రెడ్డి, బాషబోయిన శ్రీను, బాషబోయిన కొమురయ్య, వర్ధన్నపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కేఆర్ నాగరాజు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నద్దునూరి చేరాలు, నాయకులు జంపాల యుగంధర్, బాషబోయిన ఓదెలు, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు రమేష్ తదితరులు పాల్గొన్నారు. గుంటూరుపల్లి గ్రామం నుండి గ్రామ పార్టీ అధ్యక్షులు పోరెడ్డి చాణిక్య రెడ్డి, మాజీ సర్పంచ్ గంటి మదన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్, టిడిపి నుండి కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కెఆర్ నాగరాజు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఉప సర్పంచ్ భోదిరెడ్డి రెడ్డి విజేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ లోపల పోయిన కుమారస్వామి, వార్డు సభ్యులు నూకలబోయిన స్వామి, మటూరి తిరుపతి, మడిపల్లి స్వప్న సంతోష్, బోనం పనజ, బిఆర్ఎస్ గ్రామ శాఖ మాజీ అధ్యక్షులు వనజ వర్ణ సమ్మిరెడ్డి, టిడిపి గ్రామ శాఖ అధ్యక్షులు కడిపికొండ అనంత రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కసిరెడ్డి కార్తీక్ రెడ్డి, పాకాల సతీష్ రెడ్డి, సుంకరి రాంరెడ్డి, వర్ణ సుధాకర్ రెడ్డి, ఇనుగాల సంజీవరెడ్డి ప్రజలు పాల్గొన్నారు. మండల పార్టీ అధ్యక్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య, మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ వరద రాజేశ్వరరావు, శోభ బందెల భద్రయ్య, గడ్డం శివరాం నాయకులు పాల్గొన్నారు.

# దొంతి మాధవరెడ్డిని గెలిపించుకోవడం మనకు అవసరం





**చెన్నారావుపేట, నవంబర్ 5, మనం న్యూస్ :** నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దొంతి మాధవ రెడ్డిని గెలిపించుకోవడం మనకు అవసరమని తిమ్మరాయన్ పాడు కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు ఏటికూరి జయరాజ్ అన్నారు. మండలంలోని తిమ్మరాయన్ పాడు గ్రామంలో గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటిలను ఇంటి ఇంటికి తిరిగి విస్తృతంగా ప్రచారం చేశారు. రానున్న ఎలక్షన్ల లో కాంగ్రెస్ పార్టీ గెలవడం ద్వారానే తెలంగాణ అభివృద్ధి చెందుతుంది అని బిఆర్ఎస్ పాలనలో పేద ప్రజలకు న్యాయం జరుగలేదు అని కెసిఆర్ అన్ని వర్గాల ప్రజలను మోసం చేసి కోట్ల రూపాయల ప్రజా ధనాన్ని దోచుకొని దాచుకున్నారు. అని దళిత బంద్, బీసీ బంద్, గృహలక్ష్మి వంటి పథకాలతో ప్రజలను మభ్యపెట్టారని రానున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు ఏక కాలంలో రెండు లక్షల రుణమాఫీతో పాటుగా పదిహేను వేల రూపాయలను రైతులకు, రైతు కూలీలకు ఏడాదికి పన్నెండు వేల రూపాయలు వరి పంటకు క్వింటాల్ కు ఐదు వందల బోనస్ అందించబోతున్నారనీ, ఐదు వందల రూపాయలకే గ్యాస్ మహిళలకు ఉచిత బస్ ప్రయాణంతో పాటుగా ప్రతి మహిళకు ఇరవై ఐదు వందల రూపాయలు అలాగే ఇల్లు లేనివారికి ఇందిరమ్మ పథకంలో ఇంటి స్థలంతో పాటుగా ఐదు లక్షల రూపాయలు ఇవ్వనున్నారని దీనితో పాటుగా ప్రతి మండలంలో ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటు చేస్తారని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లో పథకాలను అందించబోతుంది అని నియోజకవర్గం ప్రజలు అందరు చేయి గుర్తుకు ఓటు వేసి దొంతి మాధవరెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మంద యాకయ్య, కొండవీటి పాపారావు, జోర్నెస్, దేవదానయ్య, కిషోర్, సురేష్, మంద నరేష్, విజయ్, సేవ్య, చిరంజీవి, శౌరి, మంద రాజు, అఖిల్ పాషా, విజయ్, రాజు, నరేష్ కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు భారీగా పాల్గొన్నారు.

## మైనార్టీలంతా బిఆర్ఎస్ వెంటే...



**నర్మెట్ట, నవంబర్ 5, మనం న్యూస్ :** బంగారు తెలంగాణ సాధన దిశగా రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు నడిపిస్తూ దేశంలోనే ఆదర్శంగా నిలిపిన కేసీఆర్ మూడవసారి ముఖ్యమంత్రిగా హ్యాట్రిక్ సాధిస్తారని జడ్పీ కోఆప్షన్ మెంబర్ ఎండి గౌస్ అన్నారు. మండల కేంద్రంలోని జమా మసీదులో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మైనార్టీ సోదరులతో మాట్లాడారు. 70 ఏళ్లుగా వెనుకబాటు తనానికి దోపిడీకి గురైన తెలంగాణ రాష్ట్రం కెసిఆర్ పాలనలోని అభివృద్ధి సాధించిందని అన్నారు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో అలీముద్దీన్ ఖురేషిన్ సలీం రజాక్ తన్వీర్ షారూక్ కాలేజ్ తాహెర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి, బిఆర్ఎస్ పార్టీల నుండి కాంగ్రెస్ లో భారీ చేరికలు



**పాలకుర్తి, నవంబర్ 5, మనం న్యూస్ :** మండలంలోని సిరిసన్న గూడెం, వావిలాల, తొర్రూరు, నారబోయిన గూడెం, నలిగాని తండా, గుడికుంట తండా, పాలకుర్తి గ్రామాల నుండి సర్పంచులు, మాజీ సర్పంచ్ లు, వార్డు మెంబర్లు, నాయకులు ఆదివారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ పాటుపడుతుందని పార్టీలో చేరిన వారందరికీ సముచిత స్థానం కల్పిస్తామని చెప్పారు .రాబోయే ఎన్నికల్లో ప్రతి కార్యకర్త కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం సైనికుల పని చేయాలని అన్నారు . పార్టీలో చేరిన వారిలో సిరిసన్నగూడెం గ్రామ సర్పంచ్ కొత్త కరుణ, రిటైర్డ్ హెచ్ఎం దొంగరి సోమయ్య, ఆయా గ్రామాల మాజీ సర్పంచులు సూదగాని రవి, గురువయ్య, చిలువేరు కృష్ణమూర్తి, నాయకులు పసులాది యాకస్వామి, పులి ఆంజనేయులు, గోరియా, యాకయ్య, మల్లయ్య తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, సర్పంచులు గిరగాని హేమలత, బక్క పుల్లయ్య, నాగభూషణం, నాయకులు జలగం కుమార్, గంగు కృష్ణమూర్తి, బి భాస్కర్, శ్రీనివాస్, కె నాగయ్య, కడుదూరి ప్రభాకర్, రాజేష్ నాయక్, సురేష్, పి, గణేష్, వేణు, హరీష్, శ్రీనివాస్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఐదు లీటర్ల గుడుంబా స్వాధీనం



**టేకుమట్ల, నవంబర్ 5, మనం న్యూస్ :** ఎన్నికల దృష్ట్యా పై అధికారుల ఉత్తర్వుల మేరకు పెట్రోలింగ్ చేస్తుండగా ఐదు లీటర్ల గుడుంబాను పోలీసు స్వాధీనం చేసుకున్నారు ఆదివారం రోజు టేకుమట్ల మండలం రాఘవపూర్ గ్రామంలో ఎన్నికల గూర్చి తనిఖీ చేస్తుండగా గ్రామ బస్టాండ్ వద్ద ఒక గుర్తు తెలియని వ్యక్తి సంచి పట్టుకొని కూర్చుండగా గుర్తించిన పోలీసులు వివరాలు అడగగా భూక్య శామ్యూల్ ఒంటిప తాండ గ్రామానికి చెందిన వ్యక్తి వద్ద ఐదు లీటర్ల గుడుంబా ను పోలీసులు స్వాధీనం చేసుకొని చట్టరీత్యా ఎస్సై గట్ల సుధాకర్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు ఈ యొక్క తనిఖీలో ఏఎస్ఐ అమరేందర్ రెడ్డి కానిస్టేబుల్ మహేందర్ పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీకి భారీ ఎదురు దెబ్బ

**-కొండా దంపతుల నాయకత్వాన్ని బలపరుస్తూ కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్న ప్రజలు**

**-వరంగల్ తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యేగా కొండా సురేఖ ని గెలిపించడం లక్ష్యంగా కదులుతున్న నాయకులు**



**వరంగల్, నవంబర్ 5, మనం న్యూస్ :** వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని వరంగల్ తూర్పు కోటకు చెందిన మాజీ పిఏఎంసీ డైరెక్టర్ చందర్, 19 వ డివిజన్ టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మోతిలాల్ ఆధ్వర్యంలో 2000 మంది, బిఆర్ఎస్ పార్టీ నుండి, కాంగ్రెస్ పార్టీలోకి మాజీ మంత్రి కొండా సురేఖ-కొండా మురళీధర్ రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా కొండా సురేఖ మురళీధర్ రావు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధారంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ వరంగల్ తూర్పులో అభివృద్ధి ఎం జరిగిందో ప్రజలందరూ చూస్తున్నారని మేము చేసిన అభివృద్ధి ప్రజలకు తెలుసని అన్నారు. నిరుద్యోగం పెరిగి జీవనోపాధి లేక యువత ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని అధికారం హంగు ఆర్భాటాలే తప్ప సామాన్య ప్రజలకు చేసిందేమీ లేదని మండిపడ్డారు. వరంగల్ నగరం ఇప్పటినుండి చిన్న వర్షాలకే ముంపుకు గురవుతున్నప్పటికీ ఇప్పటికీ కూడా శాశ్వత పరిష్కారం చూపలేకపోయారు వరదల సమయంలో మాత్రమే హడావిడి చేయడం ఆ తర్వాత సమస్యను పట్టించుకోలేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆరు గ్యారెంటీ లతో ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుంది అని రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ జోరులో ఉందని అధికారంలోకి రావడం ఖాయం అని కొండ సురేఖ అన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు మోసపూరిత హామీలకు లొంగకుండా ధైర్యంగా కాంగ్రెస్ పార్టీకి ఓట్లు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి మాట్లాడుతూ, కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని మీకు ఎలాంటి ఆపద సమయంలోనైనా కొండా దంపతుల ఇంటి తలుపులు తెరిచే ఉంటాయని కార్యకర్తలు మా కుటుంబ సభ్యులని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు డివిజన్ అధ్యక్షులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# పొన్నంను విమర్శించడం సరికాదు



**భీమదేవరపల్లి, నవంబర్ 5, మనం న్యూస్ :** భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూరులో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొలుగూరు రాజు చిదురాల స్వరూప మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకులు పొన్నం ప్రభాకర్ విమర్శించడం సరికాదని ఆయన ప్రచారంలో మాట్లాడుతూ సామెతగా మాట్లాడిన మాటలను తమకు ఆపాదించుకోవడం సరికాదని కాంగ్రెస్ పార్టీ గతంలో 10 సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు చేసిన పనులకు మరియు టిఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధికి చర్చకు మేము ఎప్పుడైనా సిద్ధమేనని పేర్కొన్నారు మహిళా నాయకురాలు స్వరూప మాట్లాడుతూ పొన్నం ప్రభాకర్ పై ఇష్టం వచ్చినట్టు మాట్లాడిన టిఆర్ఎస్ నాయకురాలు పొన్నం కొట్లాడి తీసుకువచ్చిన తెలంగాణలో ఇప్పుడు మీ పదవులు అనుభవిస్తున్నారని అలాంటి నాయకుడు గురించి నోటికొచ్చినట్టు మాట్లాడితే మర్యాదగా ఉండదని తెలంగాణ ఉద్యమంలో ఆయన ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి పార్లమెంట్లో కొట్లాడారని అప్పుడు ఈ నాయకురాలు ఎక్కడ ఉందని విమర్శించారు ఈ కార్యక్రమంలో అశోక్ ముఖర్జీ చంద్రశేఖర్ గుప్తా కోడూరు సరోజన ఆదర్ రవీందర్ మాడుగుల గోపి చిట్టంపల్లి ఐలయ్య శ్రీ రామోజు సమ్మయ్య డబ్బా శంకర్ ఉషా కోయిల ప్రకాష్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రఘునాథపల్లి మండలంలో 100 మందికి పైగా కాంగ్రెస్‌లో చేరిన యువకులు



**రఘునాథపల్లి, నవంబర్ 5, మనం న్యూస్ :** రఘునాథపల్లి మండలంలోని పత్తేశా పురం గ్రామం లోని యువకులు కాంగ్రెస్ పార్టీ సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలకు ఆకర్షితులై పెద్ద సంఖ్యలో సుమారు 100 మంది కాగ్రెస్ పార్టీలో చేరారు. జిల్లా ఉపాధ్యక్షులు లింగాల జగదీష్ చందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కోళ్ళ రవిగౌడ్, జిల్లా కాంగ్రెస్ గొట్టం భాస్కర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ హయత్ హాలీ, కోఆప్షన్ నెంబర్ షబ్బీర్ మియా, గుగులోతు కొమురెల్లి, రవి కురుమ, గొట్టం కరుణాకర్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు యామంకి శ్రీనివాస్, ఇబ్రహీంపురం గ్రామ పార్టీ అధ్యక్షులు, పాకల శ్రీనివాస్, యమంకి మనోహర్, ఎస్సీ సెల్ సందుపట్ల ప్రశాంత్, కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## బిఆర్ఎస్ పార్టీ పేదల పార్టీ : ఎమ్మెల్యే చల్లా



**ఆత్మకూరు, నవంబర్ 5, మనం న్యూస్ :** పరకాల నియోజకవర్గంలోని ఆత్మకూరు మండలం నందు హౌస్ బూజుర్గ్ గ్రామంలో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆనాడు రూ. 200 పెన్షన్ ఇవ్వని కాంగ్రెస్ పార్టీ, రైతులను కరెంట్ కష్టాల పాలుచేసారని, కర్ణాటక రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఇవ్వని గ్యారెంటీ పథకాలు తెలంగాణ రాష్ట్రంలో ఎలా ఇస్తారో చెప్పాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ రాబంధుల పార్టీ బిఆర్ఎస్ పార్టీ పేదల పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలోకి వరుస భారీ చేరికలు

**-బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీ లోకి 100 మంది చేరిక**

**-పరకాల కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించిన రేవూరి**



**వరంగల్ (పరకాల), నవంబర్ 5, మనం న్యూస్ :** పరకాల పట్టణం 2 వ వార్డు 30 మంది 36 వ వార్డు 18 మంది 6 వ వార్డ్ 25 మంది, పరకాల మండలం లక్ష్మీపూరం గ్రామం నుంచి 23 మంది బిఆర్ఎస్ పార్టీ సంబంధించిన యువకులు, మహిళలు, కార్యకర్తలు లిపరకాల మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కటుకూరి దేవేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా పరకాల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పరకాల నియోజకవర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రేవూరి ప్రకాష్ రెడ్డి కండువా కప్పి పార్టీ లోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే దొరల గడిల పాలన ముగుస్తుంది. ఇందిరమ్మ రాజ్యం వస్తుంది అందరికీ మంచి జరుగుతుందన్నారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ కు ఒక అవకాశం ఇద్దాం తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ రుణం తీర్చుకునే సమయం వచ్చిందన్నారు. కాంగ్రెస్ చేసేవే చెప్తుంది చెప్పినవన్నీ చేస్తుంది కాబట్టి ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, జిల్లా నాయకులు, పరకాల పట్టణ కాంగ్రెస్ నాయకులు, పరకాల మండలం కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# కాంగ్రెస్ గెలుపుతోనే అభివృద్ధి

**-పార్టీ జిల్లా కార్యదర్శి గంగం నరసింహారెడ్డి**



**నర్మెట్ట, నవంబర్ 5, మనం న్యూస్ :** అభివృద్ధి పేరుతో తెలంగాణను అప్పులపాలు చేసిన టిఆర్ఎస్కు ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని కాంగ్రెస్తోనే గెలుపు అభివృద్ధి సాధ్యమని పార్టీ జిల్లా కార్యదర్శి గంగం నరసింహారెడ్డి అన్నారు ఎన్నికల ప్రచారంలో భాగంగా మల్కాపేట బొమ్మకూర్, కన్నెబోయిన గూడెం వెల్దండలలో పలు తండాలలో ఆదివారం పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించిన ఆయన మాట్లాడారు.. బంగారు తెలంగాణ బంగారు తెలంగాణ అంటూ ప్రజలను మోసం చేయడం తప్ప ఉద్యోగ ఉపాధి కల్పన లేక యువతను రోడ్డుపైన పడేశారని తెలిపారు. రాష్ట్రం అభివృద్ధి అంటే ఉచిత విద్యా వైద్యం ఉపాధి కల్పన తో పాటుగా పరిశ్రమల ఏర్పాటు చేయాలని ఆ దిశగా విఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని అన్నారు. టిఆర్ఎస్ ఆగడాలను ప్రజలు గమనిస్తున్నారని ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం తథ్యమని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ కుంటి జగన్ మాజీ సర్పంచులు బానోత్ శంకర్ నాయక్ రాజు లక్ష్మీనారాయణ ఎస్టీ సెల్ ఎన్నికల ఇన్చార్జి రుణావత్ సురేష్ ప్రచార కమిటీ సభ్యులు ఉపసర్పంచ్ బానోత్ బాల్ సింగ్ నాయకులు కాలు అశోక్ లాలూ నాయక్ రామకృష్ణ శ్రవణ్ కొమురయ్య బాలు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌లోకి చేరికల జోష్

**-నామిని రాజేందర్, ఆకనపల్లి కొమురయ్య, కొలుగూరి రమేష్**



**టేకుమట్ల, నవంబర్ 5, మనం న్యూస్ :** కాంగ్రెస్ బిజెపి పార్టీల విధి విధానాలు నచ్చకనే ఆ పార్టీలను వీడి బిఆర్ఎస్ పార్టీలోకి చేరామన్నారు టేకుమట్ల మండలంలోని పలు గ్రామాల కాంగ్రెస్ నాయకులు ఆదివారం రోజు బండపల్లి సర్పంచ్ నామని రాజేందర్ గుమ్మడవెల్లి మాజీ సర్పంచ్ ఆకనపల్లి కొమురయ్య టేకుమట్ల బీజేవైఎం మండల మాజీ అధ్యక్షులు కొలుగూరి రమేష్ కాంగ్రెస్ పార్టీకి టాటా చెప్పి మండల అధ్యక్షులు సట్ల రవి గౌడ్ ఆధ్వర్యం లో గులాబీ పార్టీలోకి చేరారు ఈ సందర్భంగా బండపల్లి సర్పంచ్ నామని రాజేందర్ ఆకనపల్లి కొమురయ్య కొలుగూరి రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ విధి విధానాలు నచ్చక కాంగ్రెస్ పార్టీ చెప్పే మాయ మాటలు నమ్మక కేవలం బిఆర్ఎస్ పార్టీ తోనే ప్రతి గ్రామం అభివృద్ధి చెందిందని ఈసారి కెసిఆర్ గండ్ర వెంకట రమణారెడ్డి గెలిస్తే ఆయన తీసుకొచ్చిన సంక్షేమ పథకాలతో మరింత గ్రామాలు, ప్రజలు అభివృద్ధి చెందుతారని తెలుసుకొని గెలిచే పార్టీ వెంట ఉండి గెలిపిస్తే నేను కూడా అభివృద్ధికి సాయపడినట్టు ఉంటుందని భావించి ఈ పార్టీలోకి చేరామన్నారు వీరిని స్వాగతిస్తూ పార్టీ నాయకులు గండ్ర భూపాల్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు సట్ల రవి గౌడ్, ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి గులాబీ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఆకునూరి తిరుపతి, ఎంపిటిసి పింగిలి వెంకటేశ్వర్ రెడ్డి, టి రవీందర్, నల్ల సునీత రెడ్డి, మేకల రాజు, ఆడిపు రాజేందర్, నిరంజన్, మహేందర్, దేవేందర్ ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు

## రేవూరికి మద్దతుగా దండు కట్టిన కార్యకర్తలు, నాయకులు, ప్రజలు



**వరంగల్ (పరకాల), నవంబర్ 5, మనం న్యూస్ :** పరకాల నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదివారం ప్రచారం నిర్వహించారు. పరకాల పట్టణం జనసంద్రంగా మారింది. ఈ సందర్భంగా రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ పరకాల పట్టణ రోడ్లపై ప్రజలు బారులు తీరిన తీరు చూస్తుంటే రేవూరి విజయాన్ని ఎవరూ అడ్డుకోలేరు ఆపలేరు, రోజు రోజుకి పెరుగుతోన్న ప్రజల మద్దతు పెరుగుతోందని, తన కార్యకర్తలను బీఆర్ఎస్ నేతలు అడ్డుకోవడంపై తీవ్రంగా స్పందించారు. కార్యకర్తల జోలికొస్తే ఏ స్థాయికైనా పోవడానికి సిద్ధమని హెచ్చరించారు. చల్లా ధర్మారెడ్డి చేసిన ఆక్రమణలు, దౌర్జన్యాలు పేపర్ మీద పెడితే సమాధానం చెప్పే దమ్ముందా అని ప్రశ్నించారు. తన పేరు పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రకటించడంతో ధర్మారెడ్డి నిద్రపోవడమే మానేశారని రేవూరి వ్యాఖ్యానించారు.

## వాహన తనిఖీలు చేపట్టిన పోలీసులు



**వర్ధన్నపేట, నవంబర్ 5, మనం న్యూస్ :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కిష్టాపురం క్రాస్ రోడ్ వద్ద శాసనసభ ఎన్నికల నేపథ్యంలో పోలీసులు ఏర్పాటుచేసిన చెక్ పోస్ట్ వద్ద మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సతీమణి ఉషా దయాకర్ రావు వాహనాన్ని పోలీసులు తనిఖీ చేసినారు.

# వికలాంగులకు పెద్దపీట వేస్తున్న ఏకైక ప్రభుత్వం





**-స్టేషన్ఘన్పూర్ భారత రాష్ట్ర సమితి అభ్యర్థి కడియం శ్రీహరి**

**-ఏకగ్రీవ తీర్మానం చేసిన వికలాంగులు**

**స్టేషన్ఘన్పూర్, నవంబర్ 5, మనం న్యూస్ :** బిజెపి, కాంగ్రెస్ పరిపాలిస్తున్న రాష్ట్రాలలో వికలాంగులకు ఎటువంటి న్యాయం జరగడం లేదని తెలంగాణ రాష్ట్రంలోనే వికలాంగులకు పెద్దపీట వేస్తున్నామని స్టేషన్ఘన్పూర్ భారత రాష్ట్ర సమితి అభ్యర్థి కడియం శ్రీహరి అన్నారు. స్టేషన్ ఘనపూర్ మండల కేంద్రంలోని పళ్ళగుట్ట క్రాస్ ఈఅర్ఎల్ గార్డెన్స్ లో జరిగిన స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ వికలాంగుల ఆత్మీయ సమ్మేళనం నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఆత్మీయ సమావేశానికి వడగం ఆంజనేయులు అధ్యక్షతన జరిగిన సమావేశానికి రాష్ట్ర దివ్యాంగుల కో-ఆపరేటివ్ చైర్మన్ కే వాస్తవ రెడ్డి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న అభ్యర్థి కడియం శ్రీహరి మాట్లాడుతూ ఏ రాష్ట్రంలో లేకుండా తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు 3,116 దివ్యాంగుల పింఛన్ సౌకర్యం కల్పించారని అదేవిధంగా రానున్న రోజుల్లో కూడా తప్పకుండా 6000 పింఛన్ వరకు అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఇప్పటికే రాష్ట్రం ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు వివిధ ప్రజా పథకాలను అమలు చేస్తున్నాడని రానున్న ఎన్నికలలో మూడవసారి ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత దివ్యాంగులకు పెద్దపీట వేస్తారని ఇది వాస్తవమని కాంగ్రెస్, బిజెపి పార్టీలు పరిపాలిస్తున్న రాష్ట్రాలలో కల్లబొల్లి మాటలు చెబుతున్నారు, కానీ తెలంగాణలో మాత్రం మేము వస్తే 4000 ఇస్తామని చెప్పడంలో ఉచితంగా ఉందంటూ ఆయన ఎద్దేవా చేశారు. కడియం శ్రీహరి ఎప్పుడు దివ్యాంగులకు దివ్యాంగుల సమస్యల పట్ల అనుకూలంగా వివరిస్తారని గతంలో అసెంబ్లీలో పని చేసిన కాలంలో కూడా మీ పట్ల నేను సానుకూలంగా ఉన్నారని మీ సమస్యలను అసెంబ్లీలో చర్చించి అనేక రకాల సహాయ సహకారాలు అందించాలని ఇప్పుడు కూడా అదే విధంగా మీ సమస్యల పట్ల నేను మీ ముందు ఉంటానని ఆయన హామీ ఇచ్చారు. ఈ నియోజకవర్గంలో మీ ఓట్లు కారు గుర్తుకు వేసి నన్ను మరొకసారి అసెంబ్లీకి పంపించాలని ఆయన కోరారు.

రాష్ట్ర చైర్మన్ వాస్తవ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే కెసిఆర్ అంటే ఒక బ్రాండ్ అని ఏ జిల్లాకు వెళ్లిన, ఏ రాష్ట్రానికి వెళ్లినా కేసీఆర్ అంటే ప్రజల పక్షపాతి అని అదేవిధంగా ఆదివారం దివ్యాంగుల మీటింగ్ కు వచ్చి అనేక వాగ్దానాలు ఇచ్చిన గొప్ప నాయకుడని కేసీఆర్ లాంటి నాయకులను ఒప్పించి రాష్ట్రంలోనే మీకు తప్పకుండా పింఛన్ ను పెంచి మీ కుటుంబాలలో వెలుగు నింపుతాడని తప్పకుండా ఆయనను ఆదరించి మరోసారి గెలిపించాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో వైస్ ఎంపీపీ సుధీర్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు గణేష్ లాకావద్దు చిరంజీవి నాగరాజ వికలాంగుల రాష్ట్ర నాయకులు ఎండి మున్నా, డికొండ నరేష్, యాదగిరి, గంట లక్ష్మి, శివాని, సమ్మయ్య, కుమారస్వామి, దామెర మంగా, లక్ష్మణ్, వీరస్వామి, రావుల సత్యనారాయణ, మల్లేశం లతో పాటు భారత రాష్ట్ర సమితి నాయకులు, వికలాంగుల సంఘ నాయకులు పెద్ద ఎత్తున నియోజకవర్గం నుండి వికలాంగులు పాల్గొన్నారు.

### సన్నాహక సమావేశంలో పాల్గొన్న

# ఎర్రబెల్లి ప్రదీప్ రావు

**వరంగల్, నవంబర్ 5, మనం న్యూస్ :** ఈ నెల 7 వ తేదీన హైదరాబాద్ వేదికగా జరగబోయే బీసీ ఆత్మగౌరవ సభకు ప్రధాని నరేంద్ర మోడీ విచ్చేస్తున్న సందర్భంగా ఆ సభకు సంబంధించి కరీంనగర్ లో భారతీయ జనతా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ అధ్యక్షతన జరిగిన సన్నాహక సమావేశంలో బిజెపి రాష్ట్ర నాయకులు, తూర్పు నియోజకవర్గ బిజెపి అభ్యర్థి, వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్, బిజెపి నాయకులు

### కాంగ్రెస్ కండువా కప్పి ఆహ్వానించిన నాయిని



**హనుమకొండ, నవంబర్ 5, మనం న్యూస్ :** హనుమకొండ కాజీపేట్ 63 వ డివిజన్ కి చెందిన బిజెపి సీనియర్ నాయకులు గొర్రె సదరావు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అలాగే విష్ణు పురి, విద్యానగర్ కు చెందిన బిఆర్ఎస్, బిజెపి నాయకులు అశోక్, బి స్వప్న, రాధిక, రాయ, స్వర్ణ కవిత కళావతి రేవతి, లక్ష్మీ మల్లేష్, బ్రిజాలన్, మంజుల, మౌనిక, రజిత, అమన్, సందీప్, రాధిక, సరిత, రవీందర్, రాధిక, దాదాపు 60 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

## బిఆర్ఎస్ ను గెలిపించండి



**వర్ధన్నపేట, నవంబర్ 5, మనం న్యూస్ :** ఆదివారం వర్ధన్నపేట పట్టణం లోని 11 వ డివిజన్ లో వార్డు కౌన్సిలర్ మున్సిపల్ వైస్ చైర్మన్ కోమాండ్ల ఎలేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటింటి ఎన్నికల ప్రచారంలో ప్రభుత్వ సంక్షేమ ఫలాలను గుర్తు చేస్తూ నూతన మేనిఫెస్టో ద్వారా భవిష్యత్తులో అందబోయే సంక్షేమ పథకాలను వివరిస్తూ, వారి అమూల్యమైన ఓటును కారు గుర్తుపై వేసి వర్ధన్నపేట ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేశ్ ని అత్యధిక మెజారిటీ తో గెలిపించగలరని కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో డివిజన్ సీనియర్ నాయకులు అన్నమనేని మోహన్ రావు, సిలువేర్ కుమారస్వామి, మడిషెట్టి లక్ష్మణ్, సిలివేరు రాజు, అధ్యక్షులు తోట శ్రీనివాస్, పులి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి బొంపెల్లి వెంకటేశ్వర రావు, చిదిరాల రమేష్, మైసా వీరేందర్, ఎడ్ల మల్లికార్జున్, మహమ్మద్ సొహెల్, బండి సంతోష్, పొడిషెట్టి రవిచంద్ర, ఆకుల కమలాకర్, వెంకటేష్, యాకుబ్ పాష తదితరులు పాల్గొన్నారు.

## నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు: జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య



**వరంగల్, నవెంబర్ 5, మనం న్యూస్ :** నేడు 6 వ తేదీ సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య ఒక ప్రకటనలో తెలిపారు. అధికారులు, ఎన్నికల సంఘం సమావేశం, సిబ్బంది ఎన్నికల విధుల్లో నిమగ్నమై ఉన్నందున రద్దు చేస్తున్నట్లు, ఇట్టి విషయాన్ని గమనించి జిల్లా నుండి ప్రజలు ఫిర్యాదులు ఇచ్చుటకు కలెక్టరేట్ కార్యాలయానికి రాకూడదని కలెక్టర్ కోరారు.

## పోలింగ్ ముగిసేవరకు డ్రై డే గా పాటించాలి
### -కలెక్టర్ ఇలా త్రిపాటి



**ములుగు, నవంబర్ 5, మనం న్యూస్ :** చత్తీస్ ఘడ్ రాష్ట్ర శాసన సభ కు తొలి విడతలో ఈనెల నవంబర్ 7 వ తేదీన బిజాపూర్ జిల్లాలో ఎన్నికలు జరగనున్న సందర్భంగా చత్తీస్ ఘడ్ రాష్ట్ర సరిహద్దుకు అనుకొని '5' కిలో మీటర్ల పరిధిలోని అన్ని మద్యం దుకాణాలు / కల్లు. డిపోలను ఈ నెల 5 వ తేదీ సాయంత్రం 5 గంటల నుండి 7వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ ముగిసే వరకు మూసి ఉంచాలని డ్రై డే'గా పాటించాలని ఆదివారం ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఒక ప్రకటనలో తెలిపారు. ఏదైనా ఉల్లంఘనలు గుర్తించబడితే, ఎక్సైజ్ చట్టం ప్రకారం తగిన చర్య తీసుకోవడం జరుగుతుందని ఆ ప్రకటనలో ఆమె పేర్కొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలో చేరిన మైనారిటీలు



**వరంగల్, నవంబర్ 5, మనం న్యూస్ :** గ్రేటర్ వరంగల్ 43 %డ% 44 వ డివిజన్ పెన్షన్ పూర్ , లక్ష్మీ పూర్ గ్రామాలకు చెందిన వివిధ పార్టీల నుండి 50 మందికి పైగా మైనారిటీ లు ఈరోజు హన్మకొండ లోని వర్ధన్నపేట బి అర్ ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు అరూరి రమేష్ సమక్షంలో బి అర్ ఎస్ పార్టీలో చేరడం జరిగింది..వీరందరికీ అరూరి రమేష్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేసిఆర్ 2023 మానిఫెస్టో కి ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని అభివృద్ధి చేసిన బిఅర్ఎస్ పార్టీ ప్రజలు ఆదరిస్తారని పార్టీలో చేరిన వారిని సముచిత స్థానం ఇచ్చి వారిని కాపాడుకుంటమాని అన్నారు.యూసుఫ్ సహీద్ సర్వర్, అసీజ్,నాజియా, వహీదా ఉన్నారు.

# సమగ్ర అభివృద్ధి బిఆర్ఎస్‌తోనే సాధ్యం



**వరంగల్, నవంబర్ 5, మనం న్యూస్ :** వర్దన్నపేట నియోజకవర్గం గ్రేటర్ వరంగల్ 55, 56 డివిజన్ల పరిధిలోని గోపాల్ పూర్, జవహర్ నగర్, పురిగుట్ట, కోమటిపల్లితో పాటు పలు కాలనీలలో బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్దన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేష్ గారు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. 55,56 డివిజన్లలో ఇప్పటివరకు 160కోట్ల పైచిలుకు నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ సందర్బంగా పార్టీ శ్రేణులు, మహిళలు, ప్రజలు ఎమ్మెల్యే గారికి డప్పు చెప్పుళ్లు, కోలాటాలు, బతుకమ్మలు, మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే అరూరి రమేష్ గారు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ తెలంగాణ రాష్ట్రంలో ఓట్లు అడిగే హక్కు కాంగ్రెస్ కు లేదనీ ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ చెప్పే వారంటీ లేని గ్యారెంటీ కార్డును ప్రజలు నమ్మవద్దని తెలిపారు. గతంలో ఎన్నో ఏండ్లు పరిపాలించిన కాంగ్రెస్ హయాంలో మంచినీరు, కరెంటు, మౌలిక సదుపాయాలు ఎందుకు కల్పించలేకపోయిందో ఒకసారి ప్రజలు ఆలోచించాలని అన్నారు. ఆచరణకు సాధ్యం కానీ హామీల పేరుతో ఓట్లు దండుకోవాలని చూస్తున్న కాంగ్రెస్ కు డిపాజిట్లు కూడా రాకుండా ప్రజలు తగిన రీతిలో బుద్ధి చెప్పాలని తెలిపారు. బాధ్యతాయుతమైన బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోతోనే ప్రజలకు భరోసా అన్నారు. మన కారు గుర్తుకు ఓటేసి మన సారును గెలిపించుకొని మరింత అభివృద్ధి చేసుకుందామని అన్నారు. తనను మరోసారి ఎమ్మెల్యేగా ఆదరించాలని కోరారు.

# నరేందర్ గెలుపునకై కదం తొక్కిన ఖిల్లా





**- ఎమ్మెల్యే నరేందర్ కు మద్దతుగా భారీగా తరలివచ్చిన ఖిలా వరంగల్ ప్రజానీకం**

**- పూలు చల్లుతూ మెట్టు దర్వాజ వద్ద ఘనస్వాగతం**

**వరంగల్, నవంబర్ 5, మనం న్యూస్ :** వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 38వ డివిజన్లో కార్పొరేటర్ బైరబోయిన ఉమా దామోదర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చేరికల కార్యక్రమానికి సుమారు 2 వేల మందితో బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నరేందర్ కు ఖిల్లా ప్రజలు ఘనస్వాగతం పలికి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అగర్తల రోడ్డుకు ఏర్పాటు చేసిన చేరికల కార్యక్రమంలో కాంగ్రెస్ బీజేపీ పార్టీలకు చెందిన కొప్పుల క్రాంతి, పద్మ, ఆకుల వెంకటేశ్వర్లు, సుంకరి రాజు, బోనగోరి నరేష్, రంజిత్, బొల్లం తిలక్, హరిప్రసాద్, హరీష్ తో పాటు సుమారు 80 కుటుంబాలు ఆదివారం ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 77 సంవత్సరాల స్వాతంత్ర భారత దేశంలో 55 సంవత్సరాలు కాంగ్రెస్ పాలకులు పరిపాలించారు 11 సార్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ తెలంగాణకు, వరంగల్ తూర్పు నియోజకవర్గాన్ని అభివృద్ధి నోచుకోకుండా చేశారు

-వరంగల్ కు ఆసరాగా ఉన్న అజంజాహి మిల్స్ కాంగ్రెస్ అమ్ముకుని మనకు ఉపాది లేకుండా చేశారు కానీ ముఖ్యమంత్రి కేసీఆర్ మెగా టెక్స్‌టైల్ పార్కు ఏర్పాటు చేసి మూడు కంపెనీలు నెలకొల్పి మన నియొకవర్గానికి 10 వేల ఉద్యోగాలు వస్తాయి,

కేసీఆర్ అన్ని వర్గాలకు అండగా మేనిఫెస్టో లో ఆసరా పెన్షన్ 2 వేల నుండి 5వేలకు,వికలాంగుల పెన్షన్ 4 వేల నుండి 6 వేలకు పెంచుతున్నాం, సౌభాగ్యాలక్ష్మీ ద్వారా 3 వేల రూపాయలు మహిళలకు అందిస్తాం, రైతులకు రైతుబంధు 16000 వేలకు పెంచుతున్నాం, ఆరోగ్యశ్రీ ద్వారా 15 లక్షల వైద్యం చేసుకునే వేసులు బాటు, గ్యాస్ 400 వందలకు అందిస్తాం, తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి కేసీఆర్ బీమా అందిస్తాం, ప్రతి ఇంటికి సన్నబియ్యం ఇలా అన్ని వర్గాలకు కేసీఆర్ చేయూత అందించే విదంగా మేనిఫెస్టో రూపొందించారు. మన భవిష్యత్తు కోసం కలెక్టరేట్, బస్ స్టేషన్, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ఇన్నర్ రింగ్ రోడ్ 7 గురుకుల పాఠశాలలు 24 అంతస్తుల హాస్పిటల్ ఇలా మరెన్నో అభివృద్ధి పనులు చేసాను, 11సార్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పాలకులు ఖిలా వరంగల్ లో విద్య వైద్యం మంచినీళ్లు,కమ్యూనిటీ హాల్స్, రోడ్లు,మోరీలు గతపాలకులు ఎందుకు పూర్తి చేయలేదు, తెలంగాణ సాదించుకున్నాక ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వాన ఒక ఉద్యమ బిడ్డలు ఎమ్మెల్యే, కార్పొరేటర్లు అయ్యిండ్లు, ఇప్పుడు వచ్చే నాయకులు ఆగార్తల రోడ్డు మేము పోసినం అని చెప్పుకుంటుర్రట మందికి పుట్టిన బిడ్డ మన బిడ్డ అని చెప్పుకునేందుకు వారికే విజ్ఞత ఉండాలి కూరగాయలు మార్కెట్ లో మన ఖిలా వరంగల్ కూరగాయలు అమ్మకునే వారికి అవకాశం కల్పించా, ప్రభుత్వం ఉద్యోగాల నోటిఫికేషన్ ఇస్తే మన బిడ్డలు ఉద్యోగం సంపాదించాలని 110 రోజుల పాటు కోచింగ్, భోజనం, మెటీరియల్ అందించాం, కరోనా కష్టకాలంలో 25వేళ మందికి నిత్యావసర సరుకులు పంపిణీ చేసి బెడ్స్,ఇంజెక్షన్స్ అందించామన్నారు.

కరోనా కష్టకాలంలో కనిపించని నాయకులు నేడు ఓట్లకోసం వస్తున్నారు మరి ఇనేడ్లు విల్లు ఎక్కడ పోయారు ? నేను ఇక్కడ పుట్టి ఇక్కడే పెరిగిన బిడ్డను, 500 వందల నౌకరితో ప్రారంభం అయిన నా జీవితం నేడు కష్టపడి ఎమ్మెల్యే స్థాయికి ఎదగాను

నేను లోకల్ వాళ్లు ఒకరు వంచనగిరి మరొకరు వర్ధన్నపేట నుండి వచ్చిన వాళ్ళు వాళ్లకు మన బాధ ఎట్లా తెలుస్తది

అందుకే నన్ను ఎన్నుకోండి అండర్ బ్రిడ్జి దగ్గర అందుబాటులో ఉంట, పడమర మధ్య కోటలో కావాల్సిన అభివృద్ధి చేశా వాటర్ ట్యాంక్ ఏర్పాటు మిగిలి ఉంది అది పూర్తి చేస్తా, పాస్ పుస్తకాల సమస్య ఉంది ఎన్నికలు అవ్వగానే ఒక్కరూపాయి ఖర్చు లేకుండా వారందరికి పాస్ పుస్తకాలు అంధించే దిశగా సాగుతాం, పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పిస్తాం, 41 గుడిసె సెంటర్లో గొప్పగా అభివృద్ధి చేసి పట్టాలను అందిస్తున్నాం, రింగ్ రోడ్డు చుట్టూ కంపెనీలు ఏర్పాటు చేసి మన మన బిడ్డలకు ఉపాది దొరికే విదంగా చూస్తాము కారు గుర్తుకు ఓటు వేసి నాకు భారీ మెజారిటీ అందించండి మరింత అభివృద్ధి చేస్తానన్నారు.